క్లుప్తంగా

ప్రమాణస్వీకారానికి బెల్లయ్యనాయక్‌కు ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్: కర్ణాటక సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆదివాసీ వైస్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి తేజావత్ బెల్లయ్యనాయక్‌కు శుక్రవారం ఆహ్వానం అందినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

ధాన్యం ట్రాక్టర్ బోల్తా..



డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడింది. తహసీల్దార్ బంజర గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి 170 బస్తాల వరిధాన్యం లోడుతో మహబూబాబాద్ మిల్లుకు వెళ్తున్న ట్రాక్టర్ ఉయ్యాలవాడ క్రాస్ రోడ్డు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్ లచ్చిరెడ్డికి ప్రమాదంలో ఎలాంటి గాయాలు కాలేదు. మరో వాహనంలో ధాన్యాన్ని మిల్లుకు తరలించారు.

పెంకు ఫ్యాక్టరీకి తప్పిన అగ్నిప్రమాదం

బయ్యారం: మండలంలోని ధర్మాపురంలోని షెడ్‌వెల్ పెంకు ఫ్యాక్టరీకి తృటిలో అగ్నిప్రమాదం తప్పింది. ఫ్యాక్టరీ సమీపంలోని వ్యవసాయ భూముల నుంచి వ్యాపించిన మంటలు ఫ్యాక్టరీ దగ్గరకు చేరుకొని ఊకకు అంటుకుంది. దీంతో మంటలు ఫ్యాక్టరీ లోపలికి వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు.

రాజుతండాలో చోరీ

డోర్నకల్: మండలంలోని అమ్మపాలెం గ్రామ పంచాయతీ పరిధి రాజుతండాలోని ఓ ఇంట్లో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. తండాకు చెందిన లావుడ్యా విజయ్ రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి డాబాపై నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి సుమారు 4తులాల బంగారు, 20 తులాల వెండి ఆభరణాలను చోరీ చేశారు. విజయ్ ఫిర్యాదు మేరకు క్లూస్ టీంసభ్యులు ఇంట్లో ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నట్లు సీఐ వెంకటరత్నం తెలిపారు.

విలేకరిపై దాడి.. కేసు నమోదు

కొత్తగూడ: ఓ ఎలక్ట్రానిక్ మిడియాలో విలేకరిగా పని చేస్తున్న వ్యక్తిపై దాడి జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. శుక్రవారం ఎస్సై నగేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మండలంలోని పీఏసీఎస్ భవనంలో విలేకర్ల సమావేశం నిర్వహించిన అనంతరం చైర్మన్ దేశిడి శ్రీనివాసరెడ్డితో ఓ ఎలక్ట్రానిక్ మీడియాలో విలేకరిగా పని చేస్తున్న రాగి ఉపేంద్రాచారికి మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో ఆయన అనుచరులు లెక్కల భాస్కర్ రెడ్డి, అంబటి రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి ఉపేంద్రచారిపై దాడి చేశారు. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు శ్రీనివాస్‌రెడ్డి, అతని అనుచరులు, మరో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

భూ వివాదంలో ఇద్దరికి రిమాండ్

తొర్రూరు రూరల్: భూ వివాదంలో ఇద్దరిని రిమాండ్‌కు పంపిన ఘటన శుక్రవారం మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలానికి చెందిన బసనబోయిన బక్కయ్య సర్వే నంబర్ 156లో భూమిని ఇదే మండలానికి చెందిన పలువురికి విక్రయించాడు. ఈ వ్యవహారంలో కుమారుడు బసనబోయిన చిన్న వెంకన్న జోక్యం చేసుకుని తండ్రి భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులను బెదిరించి మరల బేరం చేసుకుని అదనంగా డబ్బులు తీసుకుంటాడు. విక్రయించిన భూమిని పాస్ బుక్‌లో తొలగించకుండా ఇబ్బందులు గురి చేశాడు. ఈ నేపథ్యంలో బాధితుడు ఆసం చంద్రమౌళి ఫిర్యాదు మేరకు బసనబోయిన చిన్న వెంకన్న, అతనికి సహకరించిన పనస మధులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

అత్తింటి వేధింపులతో వివాహిత ఆత్మహత్య

నెల్లికుదురు: అత్తింటి వేధింపులు భరించలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన రజిత (30)తో నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరికి చెందిన పోరండ్ల సతీష్‌కు 12ఏండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి కుమారుడు, కూతురు అన్నారు. ఈ క్రమంలో మృతురాలి భర్త సతీష్, అత్త ఉప్పలమ్మ వేధింపులు భరించలేక రజిత శుక్రవారం అత్తింట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి సోదరుడు యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రెగ్యులరైజేషన్‌పై వీఆర్‌ఏల హర్షం

● సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



మహబూబాబాద్: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు



దోర్నకల్: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు



మరిపెడలో..



కేసముద్రంలో..



పెద్దవంగరలో..



గూడూరులో..

మహబూబాబాద్: వీఆర్‌ఏల రెగ్యులరైజేషన్‌పై సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంపై వీఆర్‌ఏల జేఏసీ నాయకులు శ్రీవాత్సవ్, జి.విద్యాసాగర్ హర్షం వ్యక్తం చేశారు. వీఆర్‌ఏల జాక్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. మధు, భరత్, వీర స్వామి తదితరులు పాల్గొన్నారు.
డోర్నకల్: స్థానిక తహసీదారు కార్యాలయంలో వీఆర్‌ఏలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల వీఆర్‌ఏ జేఏసీ చైర్మన్ ఆలేటి బాలకృష్ణ, యాదగిరి, సురేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.
మరిపెడ: మండల పరిషత్ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సంఘం మండల అధ్యక్షుడు వుశే, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.
కేసముద్రం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం వీఆర్‌ఏ జేఏసీ మండల అధ్యక్షురాలు మాదారపు రమాదేవి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. వీఆర్‌ఏలు ప్రభాకర్, బుచ్చయ్య, స్వప్న పాల్గొన్నారు.
పెద్దవంగర: మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వీఆర్‌ఏలు తోట వేణుకుమార్, చెన్న నాగరాజు, సతీష్, రమణ, రవి, తదితరులు పాల్గొన్నారు.
గంగారం: మండల కేంద్రంలో వీఆర్‌ఏలు ఈసం శ్రీనివాస్, దుర్గం ముత్తయ్య, సమ్మయ్య, తదితరులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.
గూడూరు: తమ సమస్యలు పరిష్కరించి రెగ్యులర్ పేస్కేల్ అమలు చేయడాన్ని హర్షిస్తూ జీవితాంతం సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని వీఆర్‌ఏల సంఘం నాయకుడు జుంకీలాల్ అన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు పడిగె శ్రీనివాస్, ధారవత్ రవి, అల్లాడి శ్రీను, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



మహబూబాబాద్ రూరల్: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్: బీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులైన మండలంలోని దామ్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని భోజ్యతండాకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మల్యాల ఎంపీటీసీ బాదావత్ బద్రిచంద్రు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తేళ్ల శ్రీనివాస్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్, ఆవుల వెంకన్న, బానోత్ దామునాయక్, రమేష్, మోహన్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నవీన్ పాల్గొన్నారు.

‘భగీరథ’ పనులు త్వరగా పూర్తి చేయాలి

మహబూబాబాద్: మిషన్‌భగీరథ పనులు త్వరగా పూర్తి చేసి, శాశ్వతంగా తాగునీటి సమస్య లేకుండా చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మిషన్ భగీరథ పనులపై మున్సిపల్, మిషన్‌భగీరథ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పనులు జరిగే ప్రాంతాలలో నీటి సరఫరా బంద్ అయితే ముందస్తుగా అధికారులకు వార్డు కౌన్సిలర్లకు సమాచారం ఇస్తే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయిస్తారన్నారు. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చి తాగునీరు సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కౌన్సిలర్ మార్నెని వెంకన్న, కమిషనర్ ప్రసన్న రాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలి

తొర్రూరు: మండల అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పలు విభాగాల అధికారులు మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్, తాగునీరు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలగు అంశాలపై ప్రజా ప్రతినిధులు మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టె శ్యామ్‌సుందర్‌రెడ్డి, తహసీల్దారు నాగేంద్రప్రసాద్, ఎంపీఓ గౌస్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం

కురవి: తరుగు పేరుతో మిల్లర్లు రైతుల ధాన్యం కట్ చేస్తున్నారని రైతు సంఘం జిల్లా నాయకుడు నల్లపు సుధాకర్ అన్నారు. శుక్రవారం సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలో రైతుల వద్దకు రైతు సంఘం నాయకులు వెళ్లి ధాన్యం కోతపై సమీక్షించి, సమాచారం తెలుసుకున్నారు. మిల్లు యజమాని ధాన్యం కోత లేకుండా ధాన్యం లోడులను దింపుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. రైతులను ఇబ్బంది పెడితే రైతులకు అండగా రైతు సంఘం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మలేడి కోటయ్య, రైతులు మల్లయ్య, మల్సూర్, వేణు పాల్గొన్నారు.


ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లను ఉపయోగించుకోవాలి



మాట్లాడుతున్న అధికారి గుజ్జు క్రాంతి

మహబూబాబాద్: ప్రజలు రివ్యూ రీస్టెకింగ్ రీయూస్ (ఆర్‌ఆర్‌ఆర్) సెంటర్లను ఉపయోగించుకోవాలని మున్సిపల్ పర్యావరణ అధికారి గుజ్జు క్రాంతి కోరారు. మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం ఆర్పీలతో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ల ఏర్పాటుపై సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా గుజ్జు క్రాంతి మాట్లాడుతూ.. జూన్ 5 పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మానుకోట మున్సిపాలిటీ పరిధిలో 12 ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 12 ప్రభుత్వ పాఠశాలలో వాటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుస్తకాలు, బొమ్మలు, దుస్తులు, ఇతరత్రా పనికిరానికి ఉంటే సెంటర్‌లలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో సీఎల్‌ఆర్పీలు ఉమ, జహీరా, ఆర్పీలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి



మాట్లాడుతున్న ఎస్సై రమాదేవి

బయ్యారం: బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై రమాదేవి అన్నారు. మండలంలోని కొత్తగూడెంలో చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన, మానవ అక్రమరవాణ నిర్మూలన చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. మొబైల్ వాడకంతో ఎదురవుతున్న సమస్యలు, 18 ఏళ్ల బాలబాలికలపై లైంగిక నేరాల నియంత్రణకు అమలవుతున్న చట్టాలపై వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్, వైద్యాధికారి విజయ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, బాలల పరిరక్షణ విభాగం అధికారి నరేష్, చైల్డ్‌లైన్ కౌన్సిలర్ అరుణ పాల్గొన్నారు.

పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్



గార్ల: నివాళులర్పిస్తున్న నాయకులు



తొర్రూరులో..



బయ్యారంలో..

కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రపంచాన్నే ఆకర్షించేలా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని సాగించి తెలంగాణలో వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించిన యోధుడు సుందరయ్య అని నాయకులు కొనియాడారు. **- సాక్షి నెట్‌వర్క్**

ఆర్థికసాయం

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన కందుకూరి శంకర్ అనే యువకుడు గుండెపోటుతో ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. ఈమేరకు శుక్రవారం మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థికసాయం కుటుంబ సభ్యులకు అందజేశాడు. బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ పరామర్శించాడు.

పనిచేయని ఎస్‌బీఐ ఏటీఎం



గార్ల: గార్లలోని ఎస్‌బీఐ ఏటీఎంలో మిషన్ మరమ్మతుకు గురై 10రోజులు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీంతో ఖాతాదారులు నగదు కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఏటీఎం మిషన్ మరమ్మతుకు గురైందని ఏటీఎంలో నగదు పెట్టేందుకు వచ్చిన నిర్వాహకులకు విన్నవించినా వారు ఎలాంటి సమాధానం చెప్పకుండా వెళ్లిపోతున్నారు. ఇప్పటికైనా ఖాతాదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఏటీఎం నిర్వహకులు వెంటనే స్పందించి మరమ్మత్తు చేపట్టి, ఏటీఎం సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకు ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.

తాగునీటికి కటకట

బానోత్ తండాలో పనిచేయని బోర్ మోటార్



కురవి: మండల కేంద్రం శివారు లింగ్యా తండా జీపీ పరిధిలోని బానోత్ తండాలో పదిరోజుల నుంచి తాగునీరు సరఫరా కాకపోవడంతో తాగునీటికి తండావాసులు ఇబ్బందిపడుతున్నారు. బానోత్ తండాకు మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేయకపోవడంతో జీపీ ఆధ్వర్యంలో బోర్ నుంచి నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే ఆ బోర్ మోటార్ మరమ్మతులకు గురి కావడంతో ప్రజలు తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మోటార్‌కు మరమ్మతులు చేయించి తాగునీటిని అందించాలని కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ అర్బన్: కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మే 22న టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.స్వప్న, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్, కార్యదర్శులు మంజుల, వై.శ్రీదేవి పాల్గొన్నారు.

హామీని విస్మరించిన ఎమ్మెల్యే

గార్ల: పాకాల ఏటిపై బ్రిడ్జి నిర్మిస్తానని రాంపురం ప్రజలకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ విస్మరించారని బీఎస్పీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చి ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఆడెపు వెంకటేశ్వర్లు, కొమర్రాజు జగదీష్, బాదావత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ వీఓఏల నిరసన



గార్ల: బతుకమ్మ ఆడుతున్న వీఓఏలు



నెహ్రూసెంటర్‌లో..

ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 33వ రోజుకు చేరింది. ఈసందర్భంగా వారు బతుకమ్మలు ఆడుతూ నిరసన తెలిపారు. **- నెహ్రూసెంటర్/గార్ల/గూడూరు/దంతాలపల్లి/నెల్లికుదురు**



గూడూరులో బతుకమ్మ పేరుస్తున్న వీఓఏలు

బీసీలపై ప్రభుత్వ నిర్లక్ష్యం



నినాదాలు చేస్తున్న సంఘం నాయకులు

నెహ్రూసెంటర్: బీసీలకు గడిచిన ఐదేండ్లలలో రుణాలు ఇవ్వకుండా బీసీలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని పూలే జంక్షన్‌లో సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ.. బీసీలలో ఏ ఒక్కరికి రుణాలు ఇవ్వకపోగా ఇప్పుడు రూ.లక్ష ఇస్తామని చెప్పడం వెనుక ఆతర్యం ఏంటని ప్రశ్నించారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు తప్పా బీసీలకు ప్రభుత్వాలు చేసిందేమి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నలమాస విక్రంజీ, తోట సురేష్, కొండి సాయికిరణ్, జగదీష్, మల్లేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అన్నివర్గాల సంక్షేమానికి కేసీఆర్ కృషి

పెద్దవంగర: అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని కొరిపెల్లి గ్రామానికి చెందిన రెడ్డి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. వీరారెడ్డి, చందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కలప వేలం

డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో శుక్రవారం పాత కలపకు వేలం నిర్వహించారు. ఎంపీడీఓ అపర్ణ, ఎంఈఓ పూల్‌చంద్, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం మరియామాణిక్యం ఆధ్వర్యంలో వేలం నిర్వహించగా మోడపల్లి వెంకటనారాయణ రూ.55వేలకు కలపను దక్కించుకున్నాడు. కార్యక్రమంలో పీడీ శ్యాంబాబు, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

దంతాలపల్లి: మండల కేంద్రంతోపాటు మండలంలోని గున్నెపల్లి, కుమ్మరికుంట్ల గ్రామాలలో తహసీల్దార్ శివాణి శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నేడు విచారణ

దంతాలపల్లి: మండలం గున్నెపల్లి గ్రామంలో ఆసరా పింఛన్‌ల అక్రమాలపై నేడు విచారణ చేపట్టనున్నట్లు ఎంపీఓ అప్సర్‌పాషా తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఆసరా పెన్షన్లలో అక్రమాలు జరిగాయని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపీడీఓ ఆదేశానుసారం గ్రామంలో విచారణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. సర్పంచ్, కార్యదర్శి, గ్రామ తపాలా శాఖ ఉద్యోగికి, ఫిర్యాదు దారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

ఓడీఎఫ్ సర్వే

మరిపెడ రూరల్: మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో ఓడీఎఫ్ సర్వేను పలు శాఖల బృందం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి రామకృష్ణ, అంగన్‌వాడీ టీచర్స్ సౌజన్య, పుష్పలత, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ బృందం సర్వే

మహబూబాబాద్ రూరల్: మండలంలోని జంగిలిగొండ గ్రామంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం సర్వే నిర్వహించింది. ఆరు రోజులపాటు జరిగిన సర్వే వివరాలపై శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. సామాజిక తనిఖీ బృందం డీఆర్పీ రాజు సర్వే వివరాలు వెల్లడించారు. సర్పంచ్ యాకసాయిలు, వార్డు సభ్యులు, సెక్రటరీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల సందర్శన

దంతాలపల్లి: మండలంలో ఆదర్శ గ్రామాల ఎంపికకు గాను జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ, ఇన్‌చార్జ్ డీపీఓ నర్మద శుక్రవారం మండలంలోని రామానుజపురం గ్రామాన్ని సందర్శించారు. మండలంలోని రామానుజపురం గ్రామంతోపాటు వేములపల్లి, దాట్ల గ్రామాలను కూడా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్మారపు నాగయ్య, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీఓ అప్సర్‌పాషా, కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

అందుబాటులో పచ్చిరొట్ట ఎరువులు

డోర్నకల్: రైతులకు అవసరమైన పచ్చి రొట్ట ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్ తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జీలుగు 30 కేజీల బ్యాగు రూ.843, జనుము 40కేజీల బ్యాగు రూ.1225 ధర నిర్ణయించినట్లు తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకం, ఈధార్ కార్డు, ఫోన్ నంబర్లతో వ్యవసాయ, పీఏసీఎస్ కార్యాలయాల్లో సంప్రదించాలని ఏఓ కోరారు.

సబ్సిడీపై విత్తనాలు

పెద్దవంగర: సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కుమార్‌యాదవ్ శుక్రవారం తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 65శాతం సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు

అన్నదానం

మహబూబాబాద్ రూరల్: అమావాస్య సందర్భంగా జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో మార్వాడీ బజారులో, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో, శ్రీభక్తమార్కండేయ శివాలయంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు

పరామర్శ..



కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన శీలంలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఈమేరకు శుక్రవారం కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీష్‌నాయక్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, పురం రమేష్, శ్రీనివాస్, తదితరులు మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

భూమి ఆక్రమించారని నిరసన



మరిపెడ రూరల్: మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన నారం రెడ్డి పురుషోత్తమరెడ్డి అతని కుటుంబ సభ్యుల కబ్జా కాస్తులోని సర్వే 23లోఉన్న 8ఎకరాల 4గుంటల భూమి అక్షరాల మాదేనని అదే గ్రామానికి చెందిన బాధిత దళితులు జినక యాకస్వామి, జినక మల్లయ్య, జినక పరశురాములు, చంద్రయ్య, కిరణ్, వెంకన్నలు శుక్రవారం నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ మా తాతలు, తండ్రులు వారి వద్ద పాలేరుగా వెట్టిచాకిరి చేశారన్నారు. వారి అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని ఇట్టి భూమిని వేలిముద్రలతో వారి పేరు మీద మార్చుకున్నారన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలన్నారు. నిరసన కార్యక్రమంలో జినక సైదులు, బాబు, యాకన్న, నరేష్, శ్రీను, జినపక వెంకన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

డోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు పారిశుద్ధ్యపై అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న కోరారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో చైర్మన్ వీరన్న మాట్లాడుతూ.. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన ఇళ్లను కూలుస్తామని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధాన్ని అమలు చేస్తామన్నారు. వర్షాలు కురిసిన సమయంలో వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కమిషనర్ మున్వర్ అలీ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.